తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

సోమవారం

04 మే 2026

Follow :


# వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠ

**తలకొండపల్లి మే 03 (జనంసాక్షి)**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఆదివారం శ్రీ ఆంజనేయ స్వామి పునఃప్రతిష్ఠ,ధ్వజస్థంభ ప్రతిష్ఠ,గణపతి,సీత రామచంద్ర స్వామి, విగ్రహల ప్రతిష్టాపన వైభవంగా జరిగింది.గత మూడు రోజులుగా వేద పండితులు గూడ నరసింహ శర్మ,గూడ శ్రీనివాసమూర్తిల మంత్రోచరణల మధ్యన పూజలు కొనసాగగా చివరి రోజు విగ్రహ ప్రతిష్టాపన కన్నుల పండుగవగా సాగింది.ఈ మహోత్సవ కార్యక్రమం తిలకించడానికి గ్రామస్థులే కాకుండా తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఐక్యత ట్రస్ట్ చైర్మన్ టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఆలయం వద్ద ప్రజలు భక్తి శ్రద్ధలతో హోమాలు,యాగాలతో ప్రత్యేక







పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా ప్రతిష్ట ఉత్సవాలకు సంబంధించి నిర్వహించిన హోమాలు, పూజలు నిర్వహించడంతో పాటు,విగ్రహ ప్రతిష్ట ఉత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలతో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు.యాగశాలకు సంబంధించి ప్రధాన కలశాలకు పూజలు,గణపతి పూజ, పుణ్యాహవచనం, నిర్వహించడంతో పాటు గ్రామస్థులు పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నీరాజనం,మహామంత్ర పుష్పం,వేద పండితులచే ఆశీర్వచనం,పండిత సత్కారం జరిగాయి. అనంతరం ఆలయం వద్ద సీతారాముల కళ్యాణం కన్నులపండువగా సర్పంచ్ భారతమ్మ గోపాల్,కొమిరెడ్డి రఘుమారెడ్డి కిష్టమ్మ దంపతులు కూర్చొని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు వేలాదిమంది భక్తజనం హాజరై తిలకించి పులకించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహా పునఃప్రతిష్ఠా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఆలయ భక్త కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నులపండువగా సాగిన ఈ మహోత్సవంతో చౌదర్ పల్లి గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొన్నది.అనంతరం ఆలయ భక్త బృందం అతిథులను శాలువాతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహా,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,సిఐ జానకిరాం రెడ్డి,నాయకులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి,హరిందర్ రెడ్డి,తడిసిన నరేష్ రెడ్డి,చంద్రయ్య,రామస్వామి,తూర్పు శ్రీను,బీసా శ్రీనివాస్ రెడ్డి,రాంరెడ్డి, రవికిరణ్ రెడ్డి,బహుగుణ రెడ్డి,పాండు గౌడ్, కొండల్ రెడ్డి,గణేష్,శ్రీనివాస్ రెడ్డి,జల్గం శ్రీశైలం,బండారు శ్రీను, సత్యనారాయణ,జాజాల నరేష్,మాద్గుల అఖిల్, ఆలయ కమిటీ సభ్యులు,భక్త బృందం,భక్తులు,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# టైర్ పగిలి కారును ఢీకొన్న మరో కారు

## వ్యక్తి మృతి.. ఇద్దరికి గాయాలు



**చేవెళ్ల, మే 03 (జనంసాక్షి)** కారు డివైడర్‌కు తగిలి అవతలివైపు వెళ్తున్న కారును ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం గుండాల అనుబంధ గ్రామమైన లక్ష్మీగూడకు చెందిన దివాకర్ రెడ్డి(25)కి భార్య, ఏడాది కొడుకు ఉన్నారు. షార్ట్ ఫిలిమ్స్‌లో పనిచేసే ఇతను రెండు రోజుల నుంచి ఇంటి వద్దే ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం వ్యక్తిగత పనుల మీద స్విఫ్ట్ (టీఎస్ 07 హెచ్ జే 3220) కారులో చేవెళ్లకు వెళ్లి తిరిగి ఇంటికి బయల్దేరాడు. పామెన సమీపంలోని మామూ దాబా వద్దకు వెళ్లగానే.. నాగర్‌గూడ వైపు నుంచి చేవెళ్లకు వస్తున్న బ్రీజా(టీఎస్ 07 ఎఫ్ డబ్లూ3555) కారు టైర్ బ్లాస్ట్ అయి డివైడర్ ను ఢీకొని రోడ్డు అవతలివైపు దివాకర్ రెడ్డి స్విఫ్ట్ కారుపై పడింది. ఈ ప్రమాదంలో దివాకర్ రెడ్డి కారులో ఇరుక్కుపోవడంతో స్థానికులు బయటకు తీసి 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. కానీ, మార్గం మధ్యలోనే ప్రాణాలు విడిచాడు. బ్రీజా కారులో బెలూన్స్ ఓపెన్ కావడంతో అందులో ఉన్న దామరిగిద్దకు చెందిన ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డవారిని చికిత్స కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవలే దివాకర్ రెడ్డి కొడుకు ఫస్ట్ బర్త్ డే వేడుక జరిపాడని, ఇంతలోనే ఇలా జరగడంపై కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

# వివాహం, దేవాలయ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు

**రాజేంద్రనగర్,మే3(జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నేరేడు చంద్రశేఖర్ నూతన వధూవరుల వివాహ వేడుకకు హాజరై దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, లక్ష్మీగూడలోని ఉమా మహేశ్వర జగన్నాథ స్వామి దేవాలయంలో జరుగుతున్న ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న కార్తీక్ రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి, సిద్ధయోగి స్వామి శ్రీ చైతన్యానంద జి గారు ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ తో పాటు గుమ్మడి కుమార్, రమేష్ ముదిరాజ్, రాము యాదవ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, గంజి రాజు, మైసి రెడ్డి, భాస్కర్, కృష్ణ ముదిరాజ్, నరేష్, మల్లేష్, రిషి తదితర నాయకులు పాల్గొన్నారు.



# అంతర్ జిల్లాల దొంగల ముఠా అరెస్ట్

## ఎస్సై బాల వెంకటరమణ

**బొంరాస్‌పేట, మే 3(జనం సాక్షి):** గత కొంతకాలంగా వికారాబాద్ జిల్లాలోని మేకలు, గొర్రెను దొంగతనానికి గురవుతున్న కేసును సీరియస్ గా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు అంతర్ జిల్లాల దొంగల ముఠాను అరెస్టు చేశారు.స్థానిక ఎస్సై బాల వెంకటరమణ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఎస్పీ స్నేహ మెహ్రా, డీఎస్పీ శ్రీనివాస్, సిఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక క్రైమ్ పార్టీ మాఫ్టిలో పంపడంతో ఆదివారం బొంరాస్ పేట పెద్ద చెరువులో తనిఖీలు నిర్వహిస్తుండగా వీఎ 02 ఇూ 7104 నంబర్ గల కారులో పరారయ్యారు.అనుమానం వచ్చిన పోలీసులు వారిని పట్టుకున్నారు.విచారణలో భాగంగా వారు సంజయ్ కుమార్ చౌహాన్ (33), ముండర్గా గ్రామం, శంకర నాయక్ తండ యాదగిరి జిల్లా, మరొకరు జగత్ పాల్ (29), బిటియా గ్రామం, సోల్వా ఠానా, శ్రవస్తి జిల్లాకు చెందినవారుగా గుర్తించారు. వీరితోపాటు రోషన్, టైగర్ తేజు, బలాదూర్ ముగ్గురు పరాలలో ఉన్నారని వీరిని త్వరలో పట్టుకుంటామన్నారు.వీరు ఐదుగురు మద్యం త్రాగడం, జల్సాలు చేయడం అలవాటుగా చేసుకుని సులభంగా డబ్బులు సంపాదించలనే ఉద్దేశంతో రాత్రి సమయంలో కారును తీసుకొని తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట, పరిగి,దోమ ,కుల్కచర్ల,యాలాల, చెంగోముల్, మరియు నారాయణపేట జిల్లా మాగనూర్, మహబూబ్నగర్ జిల్లా మహ్మదాబాద్ తదితర ప్రాంతాలలో అందరూ నిద్రపోయాక అర్ధరాత్రి సమయంలో ముండేర్గ యాదగిరి జిల్లాల నుండి బయలుదేరి మేకలను గొర్రెను దొంగిలించి వాటిని షాపూర్, యాదగిరి తదితర ప్రాంతాల్లోని సంతల్లో అమ్ముకుని, వచ్చిన డబ్బులతో అందరూ సమానంగా పంచుకొని మద్యం తాగుతూ జల్సాలకు అలవాటు పడ్డారని విచారణలో వెల్లడైందన్నారు. విచారణ అనంతరం నిందితుల వద్ద ఉన్న కారు, రూ. 1,50,000 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు.త్వరలో పరారీలో ఉన్న ముగ్గురు నిందితులను పట్టుకొని కోర్టు ముందు హాజరుపరచడం జరుగుతుందన్నారు.



### గ్రామీణ ప్రాంతాలకు కోట్ల రూపాయలతో బీటీ రోడ్లు వేసిన

# పల్లెలకు రాని పల్లె వెలుగు బస్సులు

- గత్యంతరం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న వైనం
- ఉచిత బస్సు ప్రయాణం పొందలేకపోతున్న మహిళలు
- అధికారులు,ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి





**బొంరాస్ పేట, మే 2(జనం సాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించిన పల్లె వెలుగు బస్సులు పల్లెలకు రాని కారణంగా గత్యంతరం లేక ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.ప్రభుత్వము ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించిన గ్రామీణ ప్రాంతాలకు బస్సులు వెళ్లకపోవడంతో మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని పొందలేకపోతున్నారు. బొంరాస్ పేట మండల పరిధిలోని ఏర్పుమళ్ళ, మదనపల్లి,చౌదర్పల్లి గ్రామాలకు ఉదయం, సాయంత్రం పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు నడిపేవారు.ప్రస్తుతము పాఠశాల కళాశాలలకు వేసవి సెలవులు ఇవ్వడంతో బస్సు ప్రయాణానికి ఆ గ్రామాల ప్రజలు దూరం అవుతున్నారు.మండలపరిధిలోనిమహంతిపూర్,హంసాన్పల్లి,లింగంపల్లి,ఎన్కేపల్లి, సాలిండాపూర్, దుప్చర్ల, జానకంపల్లి తదితర గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం ఉన్న ఇప్పటివరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణంలో నూతనంగా ఆర్టీసీ డిపో ఏర్పాటైన హైదరాబాద్,నారాయణపేట,మహబూబ్నగర్, తాండూరు తదితర ప్రాంతాలకు మాత్రమే బస్సులు నడుపుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బీటీ రోడ్డు సౌకర్యం ఉన్న ప్రతి గ్రామానికి బస్సుల సంఖ్యను పెంచి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు ,ప్రజలు కోరుతున్నారు.నిలువ నీడ లేక ఎండలకు ప్రయాణికుల కష్టాలుబస్సు షెల్టర్ లేకపోవడంతో హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి తుంకిమెట్ల ప్రధాన చౌరస్తాలో ప్రయాణికులు ఎండాకాలం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు.చేసేదేమీ లేక సమీపంలోని దుకాణ సముదాయాల్లో తలదాచుకుంటున్నారు.నిత్యం యాద్గిర్,సేడం,గుల్బర్గ, కొడంగల్, పరిగి, వికారాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు ప్రయాణికులు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తూ ఉంటారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మండుటెండలోనూ ఎస్ఆర్‌హెచ్‌కు అభిమానుల భారీ మద్దతు



**ఉప్పల్, మే 03 (జనం సాక్షి) :** నగరంలో మండుతున్న ఎండను కూడా లెక్కచేయకుండా సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు భారీగా ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు తరలివచ్చారు. ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా స్టేడియం పరిసర ప్రాంతాలు అభిమానుల సందడితో కళకళలాడాయి. మధ్యాహ్నం నుంచే అభిమానులు పెద్ద ఎత్తున స్టేడియంకు చేరుకున్నారు. ఆరెంజ్ జెర్సీలు ధరించి, జెండాలు ఊపుతూ అభిమానులు సందడి చేశారు. యువత, చిన్నారులు, కుటుంబాలతో కలిసి వచ్చిన క్రికెట్ ప్రేమికులు "ఎస్ఆర్‌హెచ్... ఎస్ఆర్‌హెచ్" నినాదాలతో ఉప్పల్ ప్రాంతాన్ని మార్మోగించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ అభిమానుల ఉత్సాహం మాత్రం ఏమాత్రం తగ్గలేదు. మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అభిమానులు భారీగా రావడంతో స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ నెలకొంది. ప్రవేశ ద్వారాల వద్ద అభిమానులు భారీ క్యూలైన్లలో నిలబడి మ్యాచ్ ఎంట్రీ కోసం ఎదురుచూశారు. భారీగా వచ్చిన అభిమానులను నియంత్రించేందుకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్టేడియం చుట్టుపక్కల అదనపు పోలీసు బలగాలను మోహరించి భద్రతా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు అభిమానులకు సూచనలు జారీ చేశారు. ఐపీఎల్ జోష్‌తో ఉప్పల్ మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకోగా, మండుతున్న ఎండను కూడా లెక్కచేయకుండా అభిమానులు భారీగా తరలివచ్చి తమ అభిమాన జట్టుకు మద్దతు తెలిపారు.

# నీట్ 2026 పరీక్ష నేడు




**ఉప్పల్, మే 03 (జనం సాక్షి) :** దేశవ్యాప్తంగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రతిష్టాత్మక నీట్--2026 పరీక్ష నేడు జరగనుంది. ఉప్పల్, హబ్సిగూడ, చిలకనగర్, నాగోల్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు పరీక్షా కేంద్రాల్లో వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశారు.నీట్ పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడినది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోన్నారు. పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఉప్పల్, చిలకనగర్ ప్రాంతాల్లోని కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్రాల పరిసరాల్లో సెక్షన్--144 అమల్లో ఉంచారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలోని జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ కేఫేలు, కోచింగ్ సెంటర్లను తాత్కాలికంగా మూసివేయించారు.అభ్యర్థులను మెటల్ డిటెక్టర్ల ద్వారా తనిఖీ చేసి మాత్రమే లోపలికి అనుమతించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, స్మార్ట్ వాచీలు, కాలిక్యులేటర్లు, మెటాలిక్ వస్తువులను పూర్తిగా నిషేధించారు. తేలికపాటి దుస్తులు, చెప్పులు లేదా తక్కువ హీల్ ఉన్న శాండల్స్ మాత్రమే అనుమతిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి**

**మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



**బొంరాస్ పేట, మే 3(జనం సాక్షి):** రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ధ్వజమెత్తారు.ఆదివారం మండల పరిధిలోని మెట్లకుంట రైతు వేదిక సమీపంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని ఏ గ్రామానికి అయినా వెళదామని 100% రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే ,వచ్చే ఎన్నికల్లో కోడంగల్ నుండి బిఆర్ఎస్ పార్టీ పోటీ చేయదని సవాల్ విసిరారు.రాత్రి,పగలు తేడా లేకుండా రైతులు వడ్లకుప్పల దగ్గర పడిగాపులు కాస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బొంరాస్ పేట, దుద్యాల మండలాల పార్టీ అధ్యక్షులు కోట్ల యాదగిరి,చాంద్ పాషా, సర్పంచులు సుదర్శన్ రెడ్డి,హిరు నాయక్, మండల నాయకులు మహేందర్ రెడ్డి, నారాయణరెడ్డి,రవి గౌడ్,లగచర్ల సురేష్,శ్రావణ్ గౌడ్,మల్లేష్ గౌడ్, రవికుమార్ గౌడ్, రమణారెడ్డి,జలీల్, బండ శ్రీనివాస్,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

### రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రైతులు దళారులను నమ్మి మోసపోకండి

- కొనుగోలు కేంద్రాలలోనే వడ్లు అమ్ముకొని మద్దతు ధర పొందండి
- వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి
- ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్



**బొంరాస్ పేట, మే 3(జనం సాక్షి):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే వడ్లు అమ్ముకొని మద్దతు ధర పొందాలని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్ అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు వడ్లు ఆరబెట్టుకొని ప్రభుత్వం నిర్దేశించిన తేమ శాతం కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు.ప్రభుత్వం రూ.2,389, ఏ గ్రేడ్ వరి ధాన్యానికి, రూ.2,369 బి గ్రేడ్ వరి ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తుందన్నారు. రైతులు ప్రభుత్వము ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ జయకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ మల్లేశం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మెట్లకుంట సర్పంచ్ ఉమాదేవి,మాజీ ఎంపీటీసీ నరసింహనాయుడు,మాజీ సర్పంచులు మహేందర్, మహిపాల్,మెట్లకుంట గ్రామ వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా టాయిలెట్స్



**బొంరాస్ పేట, మే 3(జనం సాక్షి):** అదొక జాతీయ రహదారి.. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మూడు సంవత్సరాల క్రితం నిర్మించిన టాయిలెట్స్ ప్రారంభానికి నోచుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామం మీదుగా వెళుతుంది.గ్రామ శివారులో దూరప్రాంతాల నుండి వచ్చే వాహనదారుల సౌకర్యార్థము టాయిలెట్స్ నిర్మించిన అధికారులు వాటిని ప్రారంభించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రారంభానికి నోచుకోకపోవడంతో వేసిన తాళాలు వేసినట్లే ఉండగా చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్లపొదలతో గడ్డి పెరిగి గుబురుగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికుల సౌకర్యార్థము ఏర్పాటు చేసిన టాయిలెట్స్ ను అందుబాటులోకి తీసుకు వస్తే బాగుంటుందని వాపోతున్నారు.

# బయోమెట్రిక్ లేక సమయపాలన పాటించని అధికారులు

- ఉదయం 11 దాటిన కార్యాలయాల్లో కనిపించని అధికారులు
- కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ అని సాకులు






**కోట్ పల్లి మే 03(జనం సాక్షి):** కోట్ పల్లి మండలంలో ఆధికార యంత్రాంగం పనితీరు రోజరోజు కు అధోగతి చెందుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ సక్రమంగా అమలు కాకపోవడంతో అధికారులు వచ్చిందే సమయం..చేసిందే ఉద్యోగం అన్నట్లుగా పరిస్థితి మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. శనివారం తాసిల్దార్ కార్యాలయంకు వెళ్లి చూడగా ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన కార్యాలయాలు 11 గంటలు దాటినా తలువులు తెరవపోవడం, ఆధికారులు విధులకు హాజరుకాకపోవడం సాధారణమైంది.కొందరు అధికారులు ఆలస్యంగా వచ్చి తొందరగా వెళ్లపోతున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయంలో రివ్యూమీటింగలు ఉన్నాయని కారణంగా చూపిస్తూ పనులు వాయిదా వేయడం పెండింగ్లో ఉంచడం జరుగుతోందని సమాచారం. ప్రజలు సమస్యలతో కార్యాలయాలకు వెళ్లినా సరైన స్పందన లేకపోవడం, అడిగితే సర్దుబాటు మాటలతో తప్పించుకోవడం వంటి ఘటనలు సమయపాలనను పూర్తిగా పక్కన పెట్టారని రోపణలు ల్లువెత్తుతున్నాయి. తరచుగా జరుగుతున్నాయని తెలుస్తోంది. మండల కార్యాలయాలలో కాళీ కుర్చీలు కనిపించడం సాధారణ దృశ్యంగా మారింది.ఒకరి పని మరొకపై నెట్టి పరిస్థితి నెలకొంది.దీనివల్ల ప్రజలకు అందాల్సిన సేవలు ఆలస్యమవు తుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రత్యేకించి రెవెన్యూ విభాగాల్లో పనుల అలస్యమవుతుందని ప్రజలు అందోళన చెందుతున్నారు.సర్టిఫికెట్ రేషన్ కార్డు వంటి ముఖ్య సేవలు సరైన సమయంలో కవడం లేదని ప్రజలు పలుమార్లు తిరగవలసి వస్తుందని ఉన్నతాధికారులు స్పందించి బయోమెట్రిక్ కట్టుదిడ్డంగా అమలు చేసి, సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సోషలిస్టు సమాజ నిర్మాణమే ఏఐవైఎఫ్ లక్ష్యం : ఆందోజు రవీంద్ర చారీ



**అబ్దుల్లాపూర్ మెట్టు, మే 3(జనంసాక్షి):** ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రావినారాయణ రెడ్డి కాలనీ, కుంట్లూరులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు తైలి మధు అధ్యక్షత వహించగా, యువజన సమాఖ్య జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సీపీఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ, 1959 మే 3న ఇంద్రజిత్ గుప్త, సత్యపాల్ గాట్, కృష్ణ ఫిలై వంటి కమ్యూనిస్ట్ నాయకులు ఏఐవైఎఫ్‌ను స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో సోషలిస్టు సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా, యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, విపత్తుల సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు, రైతులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సంస్థ ఏర్పడిందని తెలిపారు.కులరహిత భారతం సాధన, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం, రాజ్యాంగ పరిరక్షణ వంటి ముఖ్య లక్ష్యాలతో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చెడు వ్యసనాలకు, దురాలవాట్లకు దూరంగా ఉండి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అవినీతి వ్యతిరేక పోరాటాలు, పేదరిక నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, నాయకులు కేతరాజు నర్సింహా, యాదగిరి, గోపి, నిమ్మల గణేష్, రామచందర్, కృష్ణ, భాను, కుమార్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ నది అభివృద్ధిపై శాస్త్రవేత్తల ఆందోళన

ఉప్పల్, మే 03 (జనం సాక్షి) : మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల నేపథ్యంలో ఉప్పల్ పరిసర ప్రాంతాల్లోని మిల్లెట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ భూములను ప్రాజెక్టుకు కేటాయిస్తున్నారన్న వార్తలపై శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశోధనల కోసం ఉపయోగిస్తున్న విలువైన భూములను ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల వ్యవసాయ పరిశోధనలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.ముఖ్యంగా చిరుధాన్యాల పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ సంస్థకు చెందిన భూముల్లో పలు ప్రయోగాలు, సాగు నమూనాలు, విత్తనాల అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ భూములను తగ్గించడం లేదా ఇతర అవసరాలకు వినియోగించడం వల్ల భవిష్యత్తులో పరిశోధనలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.మరోవైపు మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు నగర సౌందర్యం, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణను కూడా సమానంగా పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అభివృద్ధి పేరుతో పరిశోధనా సంస్థల భూములు తగ్గిపోతే దీర్ఘకాలంలో వ్యవసాయ రంగానికి నష్టం కలగవచ్చని పేర్కొంటున్నారు.ఈ అంశంపై ప్రభుత్వం పునరాలోచన చేసి, పరిశోధనలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని శాస్త్రవేత్తలు కోరుతున్నారు. స్థానిక ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు సమతుల్యంగా సాగాలని అభిప్రాయపడుతున్నారు.

### ఇంజనీరింగ్ ట్రిబుల్ ఈ

# పట్టా పొందిన పేదింటి రైతు బిడ్డ అనూష

**ఆనందం వ్యక్తం చేసిన తండ్రి మహేందర్**




జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి) చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఉన్న తమ పిల్లలను పై చదువులు చదివించలేక పోతారు.కొంతమంది ఉద్యోగస్తుల పిల్లలు కూడా పై చదువులు చదవలేక మధ్యలోనే మానేసి చెడు దారిన ప్రయాణిస్తుంటారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా మండల పరిధి పద్మారం గ్రామ బొమ్మగల మహేందర్ తమ బిడ్డలను పెద్ద చదువులు చదివించడానికి కృషి చేస్తున్నాడు తనకు అందరూ ఆడబిడ్డలే ఉన్న కష్టపడుతూ పై చదువులు చదివిస్తూ వారి ఉన్నంత శిఖరాలకు సహాయపడుతున్నాడు.పేద ఇంటి రైతు బిడ్డ బొమ్మగల అనూష నారాయణమ్మ ఇనిస్ట్యూట్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రిబుల్ ఈ ఇంజనీరింగ్ చదివి డాక్టర్ రేటు పట్టా తీసుకుంది. తల్లిదండ్రులు కష్టపడి చదివించినందుకు నమ్మకాన్ని నిలబెట్టిందని ఆమె తండ్రి మహేందర్ ఆనందం వ్యక్తపరిచారు.పేదింటి రైతుబిడ్డ ఇంజనీరింగ్ పట్టా పొందడంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### వేసవి సెలవులు వినోదానికే పరిమితం కాకుండా

# విజ్ఞాన సముపార్జనకు మార్చుకోవాలి

**శ్రీ రామకృష్ణ సేవా సమితి ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి**

**సంస్కారవంతమైన విద్యతోనే సమాజంలో గౌరవం కన్వీనర్ కేవిఎం వెంకట్**



**తాండూరు మే 3( జనంసాక్షి)** వేసవి సెలవులను వినోదానికే పరిమితం చేయకుండా విజ్ఞాన సముపార్జనకు వేదికగా మార్చుకోవాలన్నారు. భావి భారత పౌరులకు సంస్కార వేదిక: శ్రీ రామకృష్ణ సేవా సమితి తాండూర్ వారి ఆధ్వర్యంలో పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు.పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించడమే లక్ష్యంగా వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 15 రోజుల వేసవి శిక్షణ శిబిరం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభించారు.ఈ శిబిరంలో విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా స్వామి వివేకానంద సాహిత్యం, యోగా, ధ్యానం, ఏకాగ్రతను పెంచే ఆటలు, శ్లోకాలు, చిత్రలేఖనం మరియు మెమరీ టెక్నిక్స్‌పై నిపుణులచే శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల అంతర్గత శక్తులను వెలికితీసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ రామకృష్ణ సేవా సమితి (తాండూర్) ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులను వినోదానికే పరిమితం చేయకుండా విజ్ఞాన సముపార్జనకు వేదికగా మార్చుకోవాలన్నారు. సమయపాలన పాటిస్తూ, వివేకానందుడి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.బలమే జీవనం – బలహీనతే మరణం.శ్రీ రామకృష్ణ సేవా సమితి తాండూర్ కన్వీనర్ కేవిఎం వెంకట్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడిని తట్టుకోవాలంటే మానసిక బలం, సంస్కారం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. బలమే జీవనం బలహీనతే మరణం అన్న వివేకానందుడి సూక్తిని ప్రతి విద్యార్థి తమ జీవితంలో అన్వయించు కోవాలన్నారు. సంస్కారవంతమైన విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో శ్రీ శారద విద్యా మందిర్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయులు పద్మ, వైశాలి తో పాటు విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ 15 రోజుల శిక్షణా తరగతులు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని నిర్వాహకులు ధీమా వ్యక్తం చేశారు.

# నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి గడపాటి రాజగోపాల్,ప్రముఖ సినీనటి సన



**మొయినాబాద్ జనం సాక్షి మే 03** స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని. ఆరోగ్యంతో పాటు అన్ని రంగాలలో నిరుద్యోగ యువత ముందుకెళ్లాలని లగడపాటి రాజగోపాల్. ప్రముఖ సినీనటి సన లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం మండల పరిధిలోని కనకమామిడి రెవెన్యూ పరిధిలో గల లగడపాటి రాజగోపాల్ రెడ్డి సతీమణి జానకి నిర్మించిన తమర కన్వెన్షన్ హాలును ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా లగడపాటి రాజగోపాల్ సతీమణి జానకి నిర్వహించారు కన్వెన్షన్ ను ప్రస్తుతం నిర్వహిస్తున్న వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లగడపాటి రాజగోపాల్ జానకి తో పాటు సినీ యాక్టర్ సనా గజల్ శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన సభలో వారు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేవని నిరుత్సాహపడకుండా సాయం ఉపాధి వైపు తమకు నచ్చిన ఉపాధిని లక్ష్యంగా ఎంచుకొని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు స్వయంఉపాధి కుటుంబ ఆర్థిక ఉపయోగ ఎంతో మెరుగుపడుతుందని తెలిపారు దేశంలోనూ రాష్ట్రంలోనూ గ్రామీణ ప్రాంతాలలోనూ నిరుద్యోగ యువత ఉద్యోగాల రాలేవని నిరుద్యోపడవద్దని సూచించారు తమకు నచ్చిన ఉపాధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వ రుణాలతో స్వయం రుణాలతో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు వీటివల్ల తమ కుటుంబాలకు స్వయం ఉపాధి హార్దిక అభివృద్ధి చెందుతుందని సూచించారు తామర కన్వెన్షన్ ఆల్ పలు బిందు విలాసాలకు పార్టీలు చేసుకునే విధంగా అదేవిధంగా సూచించారు నాణ్యతతో నిర్మించిన సమర కన్వెన్షన్ హాల్ ప్రజలకు సౌకర్యార్థంగా ఉందని జాతీయ రహదారి హైదరాబాద్ బెంగళూరు రోడ్డు సమీపంలో ఉండడం ఆదర్శమని తెలిపారు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజల వినియోగానికి ఈ కన్వెన్షన్ ఏర్పాటు చేయడం ఎంతో బాగుందని వారు సూచించారు ఈ కార్యక్రమంలో కనకమామిడి సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి వరప్రసాద్ సన్న గజల్ శ్రీనివాస్ నవీన్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సాగరం అలలపై అలవోకగా ఈ దిన మహిళా మూర్తులు




**అంబర్పేట్ ఏప్రిల్ 27( జనం సాక్షి)** శ్రీలంక నుండి ధనుష్కోటి వరకు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సాగరంలో అలుపెరగకుండా రామసేతును ఇది రికార్డు సృష్టించారు. బర్కత్పురాకు చెందిన అంతర్జాతీయ స్విమ్మర్ గంధం క్విని విక్టోరియా నేతృత్వంలో నలుగురు మహిళలు ఢిల్లీకి చెందిన ఆర్సి, తెలంగాణకు చెందిన మౌనిక, మహారాష్ట్రకు చెందిన స్మిత విజయవాడకు చెందిన దాత్రిక మండవ ఇందులో పాల్గొన్నారు. మొత్తం 59 కిలోమీటర్ల దూరాన్ని 10 :10 నిమిషాలలో పూర్తి చేసి కొత్త రికార్డు స్థాపించారు. మహిళలతో ఈదడం ఇదే ప్రథమని అన్నారు. పిల్లలు, యువకులు ఈదడం రాకుండా చెరువుల్లోకి నదుల్లోకి దిగి తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని , ముందుగా మంచిగ ఈదడం నేర్చుకున్న తర్వాతే నీళ్ళలోకి, చెరువుల్లోకి,కాలువల్లోకి దిగాలని వారు తెలియజేశారు.

# బండ చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద ఓపెన్ జిమ్ ప్రారంభం

మల్కాజిగిరి **జనం సాక్షి మే 03** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బండ చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద 16 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, స్థానిక ప్రజల, వాకర్స్ ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా అత్యాధునిక పరికరాలతో ఈ ఓపెన్ జిమ్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ చెరువు వాకింగ్ ట్రాక్అసోసియేషన్ సభ్యులు శివరాజ్, పెంటయ్య, రమేష్, బోజీ రెడ్డి, ఆగమయ్య, సుబ్బారావు, రామ్మోహన్ రావు, యాదగిరి, గోపి, ప్రసాద్, లవకుమార్, హరిక్రిష్ణ కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు బాబు సత్యనారాయణ, సంపత్ రావు, ఉమేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లతో గ్రామాల అభివృద్ధి

## నక్కలవల్లి సర్పంచ్ మంగళారం యాదయ్య



**మొయినాబాద జనం సాక్షి 03.** మే రోడ్లతో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని నక్కలవల్లి సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉపసర్పంచ్ నిరంజన్లు అన్నారు. శనివారం మండల వరిధిలోని నక్కలవల్లి గ్రామంలో హెచ్ఎండిఏ నిధులు 50 లక్షలతో రోడ్డు వనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లకు పూజలు నిర్వహించి వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిధులు హెచ్ఎండిఏ ద్వారా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధరా బాబు, మాజీ ఎంపీ రంజిత్రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ భీమ్భరత్ కృషితో ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరైయ్యాయన్నారు. గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా పెద్ద మొత్తంలో రోడ్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం అదృష్టమని తెలిపారు. నక్కలవల్లి గ్రామంలో 50 లక్షలతో రోడ్డు అభివృద్ధి చేసుకోవడం అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో పోలీసుల వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో

# 283 మందిపై కేసు నమోదు



**శేరిలింగంపల్లి, మే 03 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ను సైబరాబాద్ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం డిసిపి రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సంబంధిత పోలీస్ అధికారులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మొత్తం 283 మందిపై కేసు నమోదు కావడం జరిగింది. ఈ సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం డిసిపి రంజన్ రతన్ కుమార్ ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తూ శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విభాగం పోలీసుల వీకెండ్ స్పెషల్ డ్రైవ్ ను విస్తృతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాల నడుపుతున్న వ్యక్తులు మొత్తం 283 మంది వాహనదారులు, వ్యక్తులు మోతాదుకు మించి మద్యాన్ని సేవించి పట్టుబడగా ఇందులో 227 మంది ద్విచక్ర వాహనాల డ్రైవర్లు, 09 మంది ఆటో రిక్షా డ్రైవర్లు, త్రీ వీలర్ వాహనదారులు కాగా 39 మంది కార్లను, 08 ఇతర ఫోర్ వీలర్ లను నడుపుతున్న డ్రైవర్లు ఉన్నట్లు డిసిపి తెలిపారు. ఇందులో 222 మంది బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ తో పట్టుబడడం జరిగిందని, దీనిని కనిష్టంగా 356ఎంజి/100 ఎంఎల్ నుండి 200 ఎంజి/100 ఎమ్మెల్ వరకు, 33 మంది 201 ఎంజి/100 ఎమ్ఎల్ నుండి 300 ఎంజి/100 ఎంఎల్ మద్యం సేవించడం జరిగిందని, అలాగే 28 మంది 301 ఎంజి/100 ఎమ్మెల్ నుండి 500 ఎంజి/100 ఎమ్మెల్ వరకు మద్యాన్ని సేవించి పట్టు బడడంపట్ల ట్రాఫిక్ విభాగం పోలీస్ అధికారులు అసహనం వ్యక్తం చేయడం గమనార్హం. గత వారం( ఏప్రిల్ 27 నుండి మే 02 వరకు)మొత్తం 160 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను కోర్టు పరిష్కరించడం జరిగిందని వీరిలో 12 మందికి జరిమానా జైలు శిక్ష,148 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# ధారూర్ మండలంలో జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి డిమాండ్



**ధారూర్ మే 03(జనంసాక్షి)** రబీ సాగులో భాగంగా పండించిన జొన్న పంట ప్రస్తుతం రైతుల చేతికి వచ్చిందని,కానీ సరైన మార్కెట్ సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ధారూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ప్రస్తుతం రైతులు జొన్నలను కల్లాల్లో ఆరబెడుతుండగా, ఈ పరిస్థితిని మధ్యవర్తులు అదునుగా తీసుకుని తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ. 3,690 రైతులకు అందడం లేదని, కొనుగోలు కేంద్రాల లేమి కారణంగా రైతులు నష్టపోతున్నారని తెలిపారు. దళారుల ఆధీనంలో మార్కెట్ ఉండడంతో రైతులు తమ పంటకు సరైన ధర పొందలేకపోతున్నారని విమర్శించారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ధారూర్ మండల కేంద్రంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, రైతులకు న్యాయం చేయాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బీజేపీతోనే మహిళా సాధికారత, దేశాభివృద్ధి సాధ్యం

### బిజెపి అధికార ప్రతినిధి పిఎల్ శ్రీనివాస్



సికింద్రాబాద్(జనంసాక్షి): నాలుగు దశాబ్దాలుగా ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అవినీతి రహిత పాలనను అందిస్తోందని బిజెపి అధికార ప్రతినిధి పిఎల్ శ్రీనివాస్ పేర్కొన్నారు.బీజేపీతోనే మహిళా సాధికారత, దేశాభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. సికింద్రాబాద్ అసెంబ్లీ, ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవంతో, 1985 విద్యార్థి దశ నుండి నేటి వరకు పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. మోడీ తన పూర్తి సమయాన్ని ప్రజల కోసమే వెచ్చిస్తున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు పార్లమెంట్, అసెంబ్లీలతో పాటు స్థానిక సంస్థల్లోనూ చురుకైన పాత్ర పోషించాలని, కష్ట కాలంలో వారు అందించే ధైర్యం వెలకట్టలేనిదని ఆయన కొనియాడారు. దక్షిణ, ఉత్తర భారత దేశాల్లో సీట్ల సంఖ్య పెరిగితే మహిళలకు మరిన్ని అవకాశాలు దక్కుతాయని వివరించారు. ఈ నెల 10న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటన చేస్తున్నారనీ, అందులో భాగంగా నగరంలో పలు అభివృద్ధివ కార్యక్రమాలను ప్రారంభిస్తారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సికింద్రాబా ద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మోడీ భారీ బహిరంగ సభకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. అనంతరం బీజేపీ మహంకాళి జిల్లా సెక్రటరీ అలేఖ్య ప్రతాప్ మాట్లాడుతూ.. మహిళలు ఇకపై ఇంటికే పరిమితం కాకుండా ఆర్థిక స్వేచ్ఛను సాధించాలని పిలుపు నిచ్చారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా మహిళలకు రాజకీయంగా గొప్ప గుర్తింపు లభిస్తుందని, సమాజాన్ని నడిపించే శక్తి వారికి ఉందని పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయితేనే మహిళా బిల్లు వల్ల పూర్తిస్థాయి అవకాశాలు దక్కుతాయని ఆమె విశ్లేషించారు. 'సర్వ్ టు సొసైటీ' నినాదంతో సామాజిక సేవలో మహిళలు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రధాని మోడీ హయాంలో రూ,7,230 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంగా జరుగుతోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం వాగ్దానాలకే పరిమితమై రాష్ట్రంపై ఆరు లక్షల కోట్ల అప్పుల భారం వేసిందని, ప్రస్తుతం మనం దానికి వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని,వ వారి వైఫల్యాలు ఇప్పటికే స్పష్టమయ్యాయని దుయ్యబట్టారు. తెలంగాణా అభివృ ద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

# అతివేగం అమాయకుడి మృతికి కారణం



**షాబాద్, మే 03(జనం సాక్షి) :** అది వేగంతో వాహనం నడిపి యువకుడి మృతికి కారణమైన సంఘటన ఆదివారం షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. షాబాద్ ఇన్స్పెక్టర్ సతీష్ తెలిపిన సమాచారం మేరకు అస్సాం రాష్ట్రానికి చెందిన వలస కూలి మనష్ దాస్ (22) మండల పరిధిలో ని కంపెనీలో సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తూ జీవనం సాగించేవాడు. ఆదివారం కూరగాయలు తీసుకొని రూముకు తిరుగు వెళ్లే క్రమంలో మల్లారెడ్డి గూడ గేటు సమీపాన రోడ్డు దాటుతుండగా మృత్యువు రూపంలో అతి వేగంగా వచ్చిన డీసీఎం టీఎస్ యుసి 8802 నెంబరు గల వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే తలకు బలమైన గయాలు తగిలి రక్తస్రావం జరిగి మృతి చెందాడు. ఈ విషయంపై మృతిని అన్న అశోక్ దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. పరిశ్రమలలో పనుల నిమిత్తం రోజు కార్మికుల, ప్రజల రాకపోకలు పెరుగుతున్న క్రమంలో గ్రామాల ముఖ్య కూడలి వద్ద ప్రమాదాలు తగ్గించడానికి తగు చర్యలు తీసుకుని అమాయకుల ప్రాణాలు కాపాడాలని కోరారు. భారీ వాహనాలు, ట్రక్కులు అనునిత్యం వందలకొద్దీ షాద్నగర్ కంది లింకు రోడ్డు పై ప్రయాణిస్తుంటాయని రోడ్డు కుంగిపోయి, గుంతల మయం కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు తగు చర్యలు వెంటనే చేపట్టగలరని కోరారు.

# క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపోందిస్తాయి

### మాజీ ఎంపీటీసీ రాఘవపురం రాములు



**దోమ మే 03 జనం సాక్షి:** యువత క్రీడలు ఆడడం వలన శారీరక దృఢత్వాన్ని పెంపోందిస్తాయని మాజీ ఎంపీటీసీ రాఘవపురం రాములు అన్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ చివరి రోజు కావడంతో బీపీఎల్ రైజర్స్, టైగర్స్ టీంలు తలపడ్డయి. రైజర్స్ టీం విన్నర్గా గెలుపొందగా, మొదటి బహుమతి రూ.10 వేలు మోమోంటోను అందుకున్నాయి. టైగర్స్ రన్నర్ గా రెండవ బహుమతి రూ.6 వేలు మోమోంటోను గెలుపొందాయి. దాంతో పాటు టోర్నమెంట్ మొత్తంలో ఎంవీపీ(అత్యాధిక స్కోర్) ప్లేయర్ ఎం. విజయవర్ధన్ ముందంజలో ఉండగా.. గ్రామానికి చెందిన మోహిన్అఖిల్ సైకిల్ను బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి యువకుడు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని ముందుకు సాగేందుకు కృషి చేయాలన్నారు. క్రీడలు శారీరక.. మానసిక దృఢత్వానికి ఎంతో దోహదపడుతాయని.. స్నేహ పూర్వకంగా ఆడుకునేందుకు శ్రద్ధ చూపాలన్నారు. ఆనంతరం మాజీ ఎంపీటీసిని క్రీడాకారులు కాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెసిన్ పాష, గ్రామ వార్డు సభ్యులు కొనగాళ్ల నర్సింహులు, ముద్దం ప్రవీణ్ యాదవ్. బెస్త నర్సింహులు, కుర్వ రమేశ్. రాజేశాయాదవ్ ముద్దం నర్సింహులు, మడుగు వెంకటయ్య, రాషాత్ పాష, కోళ్ల రమేశ్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు బొంపల్లి వెంకటేశ్, మాజీ వార్డు సభ్యులు బోయిని చంద్రశేఖర్, కోళ్ల నర్సిములు, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఏఎంసి చైర్మన్ నర్సింలు యాదవ్



**శామీర్ పేట్, మే 3(జనం సాక్షి )** మూడు చింతలపల్లి మున్సిపల్ లోని పోతారం గ్రామంలో సదా పద్మ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు ఇంత పెద్ద ఎత్తున తెచ్చినందుకు మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు వంగ దామోదర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నారాయణపూర్ అధ్యక్షులు మహేష్, మున్సిపల్ ఉపాధ్యక్షులు బసవ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ గ్రామంలో వడదెబ్బతో రైతు మృతి

### ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన



**ఇబ్రహీంపట్నం,మే 3(జనం సాక్షి )** వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద వడదెబ్బతో రైతు మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో రాపోలు మంగలి గౌరయ్య (63) రాయపోల్ వరి కొనుగోలు కేంద్రం వద్ద వడ్లు నేర్పుతున్న సమయంలో ఆకస్మాతుగా వడదెబ్బ తగిలి మృతి చెందారు. దింతో రాయపోల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరణించిన గౌరయ్యకు భార్య వెంకటమ్మ ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

### ముప్పిడి శంకరమ్మకు

# నాయిని నవీన్ రెడ్డి నివాళి



**యాచారం, మే 3(జనం సాక్షి )** యాచారం మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన ముప్పిడి శంకరమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఎన్ ఎన్ ఆర్ యువసేన వ్యవస్థాపకుడు నవీన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి 10 వేల రూపాయలఆర్థిక సహాయం అందజేశారు.